ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
బుధవారం 03-12-2025 | పేజీలు: 16

# మీ భద్రత మీ చేతుల్లోనే.... ఆలోచించండి చెక్ చేసుకోండి సురక్షితంగా ఉండండి

- పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా
- “ ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ “- సైబర్ మోసాలకు చెక్ పెట్టే దిశగా తెలంగాణ పోలీసుల నూతన ఆవిష్కరణ




2లో



# రైజింగ్ తెలంగాణ నంబర్ వన్ లక్ష్యం

## ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వంముం దడుగు
## మూడు ట్రిలియన్ డాలర్ల సం పదపై ఫోకస్
## అభివృద్ధి ప్రజా సంక్షేమమే ధ్యే యం
## మీడియాతో మంత్రి జూపల్లి వెల్లడి



**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 2, (ప్రజా జ్యోతి)**

రైజింగ్ తెలంగాణ నంబర్ వన్ 2047 లక్ష్యంగాప్రజాప్రభుత్వం ముందడుగు వేస్తుందని పర్యా టక, ఎక్సైజ్ ఉమ్మడి జిల్లా ఇం చార్జి మంత్రి జూ పల్లి కృష్ణారా వు అన్నారు. ఈ నెల 4న ము ఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదిలా బాద్ పర్యటన నేపథ్యంలో మంగళవారం పట్టణంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియం లో జరుగుతున్న ఏర్పాట్లను ఆయన స్థానిక కాంగ్రెస్ శ్రేణుల తో కలిసి పరిశీలించారు. ఈ నె ల 4న మధ్యాహ్నం

మిగతా 9లో

# సింగరేణిలో బొగ్గు మైనింగ్ వ్యర్థాల నుంచి కీలక ఖనిజాల వెలికితీతకు ఒప్పందం

- సీఎస్ఐఆర్-ఐఎంఎంటీతో సింగరేణి సంయుక్త అన్వేషణ
- కీలక ఖనిజ స్వయం సమృద్ధి లో గొప్ప ముందుడుగు
- సీఎండీ ఎన్.బలరామ్
- స్వదేశీ సాంకేతికతో వ్యర్థాల నుంచి విలువైన ఖనిజాల వెలికితీత
- ఐఎంఎంటీ డైరెక్టర్ డాక్టర్ రామనుజ నారాయణ్

2లో



# పట్టణంలో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ట్రాఫిక్ డైవర్షన్

- వన్ టౌన్ సిఐ బి సునీల్ కుమార్
- డిసెంబర్ 4 న అమలులో ఉం డనున్న ట్రాఫిక్ నిబంధనలు
- అంకోలి, తంతోలి గ్రామ ప్రజల కు కె ఆర్ కె కాలనీ మీదుగా, పి ట్టల వాడ గుండా పట్టణానికి చేరుకోవాలి
- ఏరోడ్రం నుంచి ఇందిరా ప్రియ దర్శిని స్టేడియం వరకు రోడ్డుపై పూర్తిగా ఉండనున్న ఆంక్షలు
- నిర్మల్, మావల మీదుగా సభ కు వచ్చే బస్సులు పిట్టలవాడ, మావల పోలీస్ స్టేషన్ మీదుగా తెలంగాణ రెసిడెన్షియల్ బాయ్స్ జూనియర్ కళాశాల లో పార్కింగ్ చేయాలి
- మీటింగ్ సందర్భంగా వచ్చిన ప్రజలు నిర్దేశించిన ప్రదేశాల లో నే పార్కింగ్ చేయాలి
- పార్కింగ్ చేసిన తర్వాత పట్ట ణ అంతర్గత రోడ్ల ద్వారా స్టేడియం ద్వారానికి ఓల్డ్ హౌ సిం గ్ బోర్డ్ మీదుగా నడక మార్గం ద్వారా చేరుకోవాలి

8లో

# సింగరేణిలో బొగ్గు మైనింగ్ వ్యర్థాల నుంచి కీలక ఖనిజాల వెలికితీతకు ఒప్పందం

మంచిర్యాల ,02,డిసెంబర్ , (ప్రజాజ్యోతి ) : సింగరేణి వ్యాప్తంగా ఉన్న బొగ్గు మైనింగ్ వ్యర్థాల నుంచి రేర్ ఎర్త్ ఎలిమెంట్స్, ఇతర కీలక ఖనిజాలను అన్వేషించి వాటిని వెలికి తీసేందుకు ప్రముఖ పరిశోధన సంస్థ సీఎస్ఐఆర్-ఇన్స్టిట్యూట్ ఆఫ్ మినరల్స్ అండ్ మెటీరియల్స్ టెక్నాలజీ (సీఎస్ఐఆర్-ఐఎంఎంటీ) తో సంయుక్త భాగస్వామ్యంలో పని చేసేందుకు సింగరేణి కాలరీస్ కీలక ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందంలో భాగంగా సింగరేణి ప్రాంతాల్లో షేల్, మట్టి, సాండ్స్టోన్, గ్రానైట్ రాళ్లు, బొగ్గు ఫ్లై యాష్, బాటమ్ యాష్ లలో నిక్షిప్తమై ఉన్న కీలక ఖనిజాలను వెలికితీయనున్నారు. సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ సమక్షంలో ఈ ప్రాజెక్టును లాంఛనంగా ప్రారంభించేందుకు అనుగుణంగా ఇరుపక్షాలు మంగళవారం ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. కీలక ఖనిజ రంగంలో పరస్పర సహకారం కోసం ఈ ఏడాది జూన్ లో తొలుత ఒక అవగాహన కుదుర్చుకున్నామని, తాజా ఒప్పందంతో ఈ ప్రాజెక్టు ప్రారంభానికి బలమైన ముందడుగు పడిందని ఈ సందర్భంగా సీఎండీ ఎన్.బలరామ్ తెలిపారు. సింగరేణి ప్రాంతంలోని ఓపెన్ కాస్టు గనుల్లో, ఎస్టీపీపీ నుంచి వెలువడుతున్న ఫ్లైయాష్, బాటమ్ యాష్లో, ఇక్కడి గుట్టల్లో కీలక ఖనిజాల ఉనికిని ఇప్పటికే గుర్తించినట్లు, సింగరేణి ఓపెన్ కాస్ట్ గనులలో కొన్నింటిలో రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఉన్నట్లు ప్రాథమికంగా నిర్ధారించబడిందని, అలాగే సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం నుండి విద్యుత్ ఉత్పత్తి సందర్భంగా విడుదల అయ్యే ఫ్లై యాష్ లో కూడా వీటిని కనుగొనడం జరిగిందన్నారు. అలాగే మణుగూరుకు సమీపంలోని దుర్గం గుట్ట బ్లాకులో రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఉన్నట్లు జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా వారు శాంపిల్స్ ద్వారా నిర్ధారించారని, సింగరేణి ప్రాంతంలో 14 రకాల ఖనిజాల ఉనికి కనుగొనబడిందని, వీటిలో లాంథనం, సీరియమ్, ప్రసియోడీమియం వంటి 6 రకాల లైట్ రేర్ ఎర్త్ ఎలిమెంట్స్, అలాగే ఇట్రియం, స్కాండియం, డిస్ప్రోజియం వంటి 8 రకాల హెవీ రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఉనికిని కనుగొన్నామని, వీటిపై ఇంకా సంపూర్ణ పరిశీలన, విశ్లేషణ, లాభదాయకత శాతాన్ని బట్టి ఉత్పత్తి ప్రక్రియ వంటి అంశాలను ఐఎంఎంటి సంస్థ ద్వారా నిర్వహించడం జరుగుతుందని సింగరేణి సిఎండి వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐఎంఎంటీ డైరెక్టర్ డాక్టర్ రామానుజ నారాయణ్ మాట్లాడుతూ, పారిశ్రామిక వ్యర్థాల నుంఛి క్రిటికల్ మినరల్స్ వెలికితీత, స్వదేశీ సాంకేతిక పద్ధతుల అభివృద్ధి ప్రధాన లక్ష్యమన్నారు. భారతదేశంలో గ్రీన్ టెక్నాలజీ కి అవసరమైన రేర్ ఎర్త్ ఎలిమెంట్స్, క్రిటికల్ మినరల్స్ భద్రత దిశగా ఇది గొప్ప ముందడుగు అన్నారు. ఇది లాభదాయకంగా ఖనిజాల వెలికితీత అవకాశాలకు బాటలు వేస్తుందని అయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఒప్పంద పత్రాలపై సి ఎస్ ఐ ఆర్ -ఐఎంఎంటి చీఫ్ సైంటిస్ట్ మరియు హైడ్రో అండ్ ఎలక్ట్రో మెటలర్జీ శాఖ హెడ్ డాక్టర్ కాళీ సంజయ్, సింగరేణి సంస్థ నుండి కార్యక్రమంలో డైరెక్టర్(పి అండ్ పి) కె.వెంకటేశ్వర్లు సంతకాలు చేశారు. ఈడీ ఎస్టీపీపీ చిరంజీవి, జీఎం(కో ఆర్డినేషన్) టి.శ్రీనివాస్, జనరల్ మేనేజర్ ఎక్స్ప్లోరేషన్ బి.శ్రీనివాస్, జీఎం చింతల శ్రీనివాస్ తదితరులు కూడా పాల్గొన్నారు.

# మీ భద్రత మీ చేతుల్లోనే.... ఆలోచించండి చెక్ చేసుకోండి సురక్షితంగా ఉండండి

మంచిర్యాల ,02,డిసెంబర్ , (ప్రజాజ్యోతి ) : మీ భద్రత మీ చేతుల్లోనే అని, ఆలోచించాలని ,చెక్ చేసుకోవాలని, సురక్షితంగా ఉండాలని రామగుండం కమీషనర్ అంబర్ కిషోర్ ఝా సూచించారు .తెలంగాణ రాష్ట్రంలో పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు, ప్రజల్లో అవగాహన పెంపుదలకు లక్ష్యంగా తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టిజిసిఎస్బి) ఆధ్వర్యంలో "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" పేరుతో 6 వారాల రాష్ట్రవ్యాప్త సైబర్ భద్రత ప్రచార కార్యక్రమం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని తెలంగాణ డీజీపీ, టిజిసిఎస్బి డైరెక్టర్ శిఖా గోయల్ , సీనియర్ అధికారులు, విద్యార్థులు, ఇతర ప్రముఖులు మంగళవారం ప్రారంభించారు. అందులో భాగంగా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు రామగుండం కమీషనరేట్ పరిధిలో రామగుండం కమీషనర్ అంబర్ కిషోర్ ఝా కమీషనరేట్ లోని పోలీస్ అధికారులు తమ పరిధిలోని విద్యార్థులు మంగళవారం మధ్యాహ్నం 2.30 కు జూమ్ లింక్ ద్వారా ఆన్లైన్లో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు . సైబర్ నేరాలపై విద్యార్థుల అవగాహన కోసం ప్రత్యేకంగా ఆన్లైన్ వర్క్షాప్ నిర్వహించడం జరిగింది. అనంతరం ఆన్లైన్ ప్రతిజ్ఞ తీసుకోవడం, ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, ఆరు వారాలపాటు 1.సైబర్సారథిఏ1930, 2.స్కాం సే బచో 3.పైసా పైలం, 4. హోర స్క్రీన్ సురక్షిత్, 5.మేరా లాగిన్ మేరా రూల్, 6.మహిళారక్షణ పిల్లల సంరక్షణ, 1930 హెల్ప్లైన్, గోల్డెన్ అవర్ రిపోర్టింగ్ ప్రాముఖ్యత, ఏ %×% ఆధారిత నివేదన వేగవంతం వంటి అంశాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తారని సిపి తెలిపారు . సైబర్ మోసాల నివారణకు సమయానికి ఫిర్యాదు చేయడం, అవగాహనతో వ్యవహరించడం అత్యంత కీలకం. ప్రతి పౌరుడు జాగ్రత్తగా, అప్రమత్తంగా ఉండాలి. 'ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్' తెలంగాణలో సైబర్ భద్రతను మరింత బలోపేతం చేసే ముఖ్య కార్యక్రమం." అన్నారు. ప్రజలలో అవగాహన కల్పించడం కోసం టిజిసిఎస్బి పోస్టర్లు, ఆడియో క్లిప్లు, జింగిల్స్, ఇతర అవగాహన



అంశాలు ముఖ్యమైన ట్రాఫిక్ జంక్షన్లు, రైల్వే స్టేషన్లు, బస్ స్టాండ్లు, పోలీస్ స్టేషన్లు, మార్కెట్లు , ఇతర ముఖ్యమైన ప్రజా సంబందింత ప్రాంతం లలో ఏర్పాటు చేస్తామన్నారు . , సోషల్ మీడియా లో అవగహన ప్రచారం, ఎన్ సి సి , ఎన్ ఎస్ ఎస్ క్యాడేట్స్, సైబర్ క్లబ్స్ ద్వారా ప్రతి కాలేజీ నుంఛి ఇద్దరు సైబర్ వాలంటీర్లు ఎంపిక చేసి, ప్రతి కాలేజీ నుంచి మొత్తం 5 మంది విద్యార్థులు, ఒక టీచర్ ఈ క్లబ్లో భాగస్వామ్యం చేసి వీరి ద్వారా తమ కాలేజీలోనే కాకుండా ఇతర పబ్లిక్ ప్రదేశాల్లో కూడా సైబర్ సెక్యూరిటీ బ్యూరోతో సమన్వయంతో సైబర్ భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థులలో ఈ అవగాహన కల్పిస్తూ, చైతన్య పరుస్తూ రామగుండం పోలీస్ కమీషనరేట్ ఆరు వారాలపాటు ఒక్కో వారం ఒక్కొక తీమ్ తో పోలీస్ స్టేషన్ స్థాయి ప్రతి స్టేషన్లో వారానికి ఒక అవగాహన కార్యక్రమం అని తెలిపారు . సైబర్ వారియర్స్ ద్వారా టిజిసిఎస్బి డి4సి/సిసిపిఎస్ అధికారులతో సమన్వయంతో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సైబర్ మోసం జరిగిన వెంటనే 1930 కు కాల్ చేయాలని, ప్రజలు జాగ్రత్తగా ఉంటేనే 'ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్' కార్యక్రమం సత్ఫలితం ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ డీసీపీ అడ్మిన్, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, సిసిపిఎస్ ఏసీపీ రంగారెడ్డి, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్ సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సిసిపిఎస్ ఇన్స్పెక్టర్ కృష్ణ మూర్తి, ఆర్ ఎస్ ఐ. మారుతీ, ఎన్ సిసి, ఎన్ ఎస్ ఎస్ క్యాండేట్స్, తదితరులు పాల్గొన్నారు



# ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ ను సన్మానించిన విశ్వబ్రాహ్మణ నాయకులు

జన్నారం,డిసెంబర్2(ప్రజాజ్యోతి): జన్నారం మండలం లింగయ్యపల్లి గ్రామానికి చెందిన కొత్తపల్లి వనిత- శ్రీనివాస్ లు నూతనంగా ఏకగ్రీవంగా లింగయ్యపల్లె గ్రామ సర్పంచ్ గా ఎన్నికైనందున మండల విశ్వబ్రాహ్మణ నాయకులు మంగళవారం ఉదయం శాలువా కప్పి సన్మానించారు. జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు శ్రీరాముల గంగాధర్ మాట్లాడుతూ లింగంపల్లి గ్రామ సర్పంచ్ గా విశ్వబ్రాహ్మణ ముద్దుబిడ్డ శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం చాలా ఆనందంగా ఉందని, ఎలాంటి ఆశలు లేకుండా లింగయ్య పల్లె గ్రామాభివృద్ధి కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు యశోద గురువయ్య, జన్నారం మండల అధ్యక్షులు వేయికండ్ల రవి చారి ,రేండ్లగూడ అధ్యక్షులు లక్ష్మనాచారి, ప్రధాన కార్యదర్శి బందోజీ లక్ష్మీనరసయ్య, కంచి నరసయ్య, శ్రీనివాస్ ,కిరణ్, హనుమాన్ శ్రీనివాస్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# వాంకిడి సర్పంచ్ అభ్యర్థిగా బీజేపీ బలపరుస్తున్న అభ్యర్థిగా వానేష్

వాంకిడి, డిసెంబర్02 (ప్రజాజ్యోతి): వాంకిడి గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా భారతీయ జనతా పార్టీ బలపరుస్తున్న అభ్యర్థిగా దుర్గం వానేష్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాత్రణక పగలనక ఎల్లవేళలా గ్రామపంచాయతీ ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు. ఇదివరకు ఎందరో సర్పంచ్ లను గెలిపించి ప్రజలు నిరాశతో ఉన్నారని సంకోసించారు. ప్రజల ఇళ్లలో సిరిసంపదలు వెలగలంటే తనకు ఓటు వేసి సర్పంచ్ గా గెలిపించాలని ఆకాంక్షించారు. గ్రామాభివృద్ధికి ఎల్లవేళలా సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేలా చూస్తానని అన్నారు. గ్రామ ప్రజల కష్టనష్టాలను నిరంతరం ఇంటింటికి తిరుగుతూ తెలుసుసుకుంటానని అన్నారు. డబ్బుకు,మద్యానికి ఇతర ఏ వాటికి లొంగిపోయిన గ్రామాభివృద్ధిని దోచుకునే వారికి ఓటును కట్టబెట్టోద్దని భావించారు. తన నామినేషన్ దాఖలతో వాంకిడి గ్రామపంచాయతీ ప్రజల్లో సరికొత్త ఉత్తేజాన్ని బలబడుతుందన్నారు. సర్పంచ్ పదవిలో కూర్చో బెడితే ప్రజలకు ఇచ్చిన హామీలను అభివృద్ధికి తోడ్పాటుగా ఉంటానని పేర్కొన్నారు. భారతీయ జనతా యువమోర్చా అధికార ప్రతినిధి ఎలగతి సుచిత్,బీజేవైఎం వాంకిడి మండల అధ్యక్షుడు మండోకర్ వికాస్,ఎమ్మార్పిఎస్ వడ్లూరి బాబురావు, ఎమ్మార్పిఎస్ నాయకులు వడ్లూరు ఎల్లయ్య, అశోక్ వడ్లూరు, సునీల్ బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# యూనియన్ల వ్యతిరేకత కారణంగా బొగ్గు పెన్షన్ సహకారాలను పెంచాలన్న యాక్చువరీ సిఫార్సును అమలు చేయలేము

- బొగ్గు మరియు గనుల మంత్రి జి.కిషన్ రెడ్డి
- వాల్యూయేషన్ ప్రకారము 31,మార్చి, 2023 నాటికి పెన్షన్ నికర బాధ్యత 47,961 కోట్లు




**మంచిర్యాల ,02,డిసెంబర్ , (ప్రజాజ్యోతి ) :** యూనియన్ల వ్యతిరేకత కారణంగా రిటైర్డ్ సిబిఎల్ బొగ్గు కార్మికుల పెన్షన్ సవరణలకు పెన్షన్ సహకారాలను పెంచాలన్న యాక్చువరీ సిఫార్సును అమలు చేయలేమని బొగ్గు మరియు గనుల మంత్రి జి.కిషన్ రెడ్డి స్పష్టం చేశారు .దాంతో పెన్షన్ పెరుగుదల కోసం ఎదురుచూస్తున్న బొగ్గు పెన్షన్ దారులలో ఆందోళన వ్యక్తం అవుతోంది . ఇక వివరాలలోకి వస్తే ..ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు శీతాకాల సమావేశాల సందర్భంగా సభలో ఆప్ పార్టీ రాజ్య రాజ్యసభ సభ్యుడు సంజయ్ సింగ్ పార్లమెంటులో బొగ్గు పెన్షన్ దారుల పెంపుదల ప్రశ్నను లేవనెత్తారు. సిబిఎల్ రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ సవరణ గురించి పార్లమెంట్లో ప్రస్తావిస్తూ మంత్రిని ఈ ప్రశ్న అడిగారు. బొగ్గు గనుల పెన్షన్ పథకం సిఎంపిఎస్-1998 నిబంధన ప్రకారము ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి బొగ్గు పెన్షన్ దారులకు పెన్షన్లను సవరించాల్సిన అవసరం ఉందా..? అలా అయితే ఇప్పటివరకు పెన్షన్లను ఎన్నిసార్లు సవరించారు.? వివరాలు కావాలని అడిగారు. అదేవిధంగా 2005 కు ముందు పదవి విరమణ చేసిన చాలా మంది ఉద్యోగులు నెలకు 2 వేల కంటే తక్కువ పెన్షన్లను పొందుతున్నారనేది కూడా వాస్తవమేనా..? ఇది ప్రస్తుత పరిస్థితుల్లో ప్రాథమిక జీవన వేయాలకు పూర్తిగా సరిపోదా..? సరిపోతుందా.? వివరించాలని , అయితే ఈ పరిస్థితిని పరిష్కరించడానికి ప్రభుత్వం తీసుకున్నదా .. లేదా ఈ పరిస్థితిని పరిష్కరించడానికి ప్రభుత్వం తీసుకున్న లేదా ప్రతిపాదనల చర్యల వివరాలను ఏమిటని ఆయన బొగ్గు మంత్రిని ప్రశ్నించారు. సభ్యుడు సంజయ్ సింగ్ పార్లమెంటులో అడిగిన ప్రశ్నకు బొగ్గు మంత్రి కిషన్ రెడ్డి సుదీర్ఘ సమాధానం ఇచ్చారు. యూనియన్ల వ్యతిరేకత కారణంగా బొగ్గు పెన్షన్ దార్ల సహకారాలను పెంచాలన్న యాక్చువరీ సిఫార్సును అమలు చేయలేమని కేంద్ర బొగ్గు గనుల మంత్రి జి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. క్లాజ్ (ఎ) నుంచి( సి) బొగ్గు గనుల పెన్షన్ పథకం- 1998 అనేది నిర్వహించబడిన సహకారము నిర్వహించబడిన ప్రయోజనమైన పథకమన్నారు. ఈ పథకం కింద సహకార ప్రయోజనంతో సరి సమానంగా ఉండదని బొగ్గు గల పెన్షన్ పథకము- 1998 పెన్షన్ నిధి మూల్యాంకనము, సమీక్షను అందిస్తుందని మంత్రి తెలిపారు. బొగ్గు గల ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ ( సీఎం పిఎఫ్ఓ ) కమిషనర్ ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి సీఎం పిఎఫ్ఓ బోర్డ్ ఆఫ్ ట్రస్ట్ ఇలా యాక్చువరీ ద్వారా పెన్షన్ నిధి మూల్యాంకనానికి బాధ్యత వహిస్తుందన్నారు. పెన్షన్ ఫండ్ అనుమతించినప్పుడు యాక్చువరీ సిఫార్సు ఆఫ్ ట్రస్ట్ ఇలా యాక్చువరీ ద్వారా పెన్షన్ నిధి మూల్యాంకనానికి బాధ్యత వహిస్తుందన్నారు. పెన్షన్ ఫండ్ అనుమతించినప్పుడు యాచ్యురి సిఫార్సు పై కేంద్ర ప్రభుత్వ ఆమోదంతో బోర్డ్ ఆఫ్ ట్రస్ట్ పథకం కింద చెల్లించాల్సిన సహకార రేట్లు అనుమతి తగ్గిన ఏమైనా ప్రయోజనాల స్కేల్ ను లేదా అలాంటి ప్రయోజనం అనువదించబడే వ్యవధిని సవరించవచ్చున్నారు. బొగ్గు గల పెన్షన్ పథకం 31, మార్చి, 1998 ప్రకారము 1998 లో అమల్లోకి వచ్చిందని, కనీస నెలవారి పెన్షన్ను 8,మార్చి, 2024 న సవరించారని తెలిపారు. 1,అక్టోబర్, 2017 నుంచి ఈ నిదికి నెలవారీ సగటు సహకార గతంలో 4.91 శాతం ఉండగా దాన్ని 14 శాతానికి సవరించారని అయినప్పటికీ నిధికి సహకారం చెల్లింపు కంటే తక్కువ ఉందని తెలిపారు. ఆర్థిక సంవత్సరం 2020-21 లో నెలవారీ సగటు సహకారం 280.54 కోట్లు కాగ 328.01 కోట్లను చెల్లించడం జరిగిందన్నారు. అదేవిధంగా 2021-22 లో 295.21 కోట్ల సహకారం, చెల్లింపులు కాగా 356. 97 కోట్లని , 2022-23 లో 364 కోట్ల సహకారం కాగా 463.95 చెల్లింపులని, 2023-24 లో 470.70 కోట్ల సహకారమని,452.30 కోట్లు చెల్లింపులని, 2024-25 లో 421.91 కోట్ల సగటు నెలవారి సహకారమని, చెల్లింపులు 436.90 కోట్లని మంత్రి వివరించారు. యాక్చురియల్ వాల్యూయేషన్ ప్రకారము 31,మార్చి, 2023 నాటికి పెన్షన్ నికర బాధ్యత 47,961 కోట్లని అందువల్ల ప్రస్తుత బొగ్గు గనుల పెన్షన్ ఫండ్ కార్పస్ పెన్షన్ ప్రయోజనాలను పెంచడానికి అనుమతించబడదని మంత్రి జి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

# ప్రమాదకరంగా ఉన్న గుంతలను పూడ్చేవేయాలి

**మంచిర్యాల ,02,డిసెంబర్ , (ప్రజాజ్యోతి ) :** మంచిర్యాల లోని లక్ష్మీ (జెమిని) థియేటర్ జంక్షన్ లో రోడ్ పై ప్రమాదకరంగా ఉన్న గుంతలను పూడ్చేవేయాలని మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ,సీనియర్ సిటిజెన్ , గజెల్లి వెంకటయ్య మున్సిపల్ కార్పోరేషన్ అధికారులకు విజ్ఞప్తి చేశారు .మంచిర్యాల జిల్లా కేంద్రంలోని లక్ష్మి(జెమిని) థియేటర్ డివైడర్ పక్కన బైపాస్ రోడ్డు నుండి జెమిని టాకీస్ వైపు వచ్చే బేకరీ దుకాణం ముద్దట రోడ్ లో పడిన ప్రమాదకరంగా ఉన్న గుంతలను గౌరవ ఆర్ అండ్ బి అధికారులు గాని , స్థానిక మునిసిపల్ కార్పొరేషన్ అధికారులు గానీ రోడ్ పై పడ్డ గుంతలను వెంటనే బాగు చేయాల్సిందిగా మనవి చేస్తున్నట్లు తెలిపారు . రోడ్ మీద ఉన్న గుంతలు అతిప్రమాదకరంగా ఉన్నాయని 2-వీలర్స్ కానీ 4-వీలర్స్ కానీ ప్రమాదాలు జరిగే విధంగా గుంతలు ఉన్నాయని కావున ప్రమాదాలు జరగకముందే రోడ్ పై ఉన్న గుంతలు బాగు చెపియాలని కోరారు .





# నర్వ ప్రభుత్వ పాఠశాల దయనీయ స్థితి

**విద్యార్థులకు బెంచీలు వెంటనే ఏర్పాటు చేయాలని (పి డి ఎస్ యు) డిమాండ్**

**జైపూర్: డిసెంబర్ 2 (ప్రజా జ్యోతి):** ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చిన్నారుల చదువు అత్యంత దుర్భరంగా మారింది. జైపూర్ మండలంలోని నర్వ గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో మొత్తం 30 మంది విద్యార్థులు ఉన్న వారికోసం ఉండాల్సిన ప్రాథమిక సౌకర్యాలు లేక పోవడం తల్లిదండ్రులను స్థానికులను ఆందోళనకు గురిచేస్తోంది,విద్యార్థులకు బెంచీలు లేక నేలపైనే కూర్చొని చదువుకుంటున్న దృశ్యాలు చూస్తేనే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థమవుతుందని (పి డి ఎస్ యు) జిల్లా ఉపాధ్యక్షుడు సికిందర్ ఆవేదన వ్యక్తం చేశారు. నేలపైన కూర్చొని చదువుకోవడం వల్ల చిన్నారుల ఆరోగ్యం, చదువు రెండూ ప్రభావితమవుతున్నాయని ఆయన పేర్కొన్నారు.ప్రభుత్వం 'మన బడి నాడు నేడు' అంటూ పెద్ద ఎత్తున ప్రచారం చేస్తోంది. కానీ నర్వ లాంటి గ్రామాల్లో ప్రాథమిక పాఠశాలల పరిస్థితి మాత్రం అసలు మారడం లేదు,చిన్నారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు అధికారులు గమనించాలని సికిందర్ మండిపడ్డారు. పాఠశాలకు అవసరమైన బెంచీలు, ఫర్నిచర్ సహా మౌలిక వసతులు తక్షణమే ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యేను ఆయన కోరారు. విద్యార్థుల సమస్య పరిష్కారం కోసం (పి డి ఎస్ యు) పోరాటం కొనసాగుతుందని తెలిపారు.

# సిఐటీయు ఆసిఫాబాద్ జిల్లా ద్వితీయ మహాసభలో కొత్త జిల్లా కమిటీ ఎన్నిక

**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 02 ప్రజా జ్యోతి:** సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) ఆసిఫాబాద్ జిల్లా ద్వితీయ మహాసభ రెండవ రోజు వడ్డేపల్లి గార్డెన్స్‌లో విజయవంతంగా ముగిసింది. సిఐటియు రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు, రాష్ట్ర కార్యదర్శి బి. మధుగారి నేతృత్వంలో నూతన జిల్లా కమిటీ ఎన్నిక జరిగింది. నూతనంగా ఎన్నికైన కమిటీ: జిల్లా అధ్యక్షురాలు: ఆర్. త్రివేణి జిల్లా కార్యదర్శి: జె. రాజేంద్ర కోశాధికారి: ఇ. శంకర్ జిల్లా ఉపాధ్యక్షులు: శ్రీకాంత్, బాలకిషన్ సహాయ కార్యదర్శులు: వెలిశాల కృష్ణమాచారి, నగరం పద్మ జిల్లా కమిటీ సభ్యులు: స్వరూప్, శారద, మాయ, అరుణ, ఛాయా, మోరేశ్వర్, గౌస్, చంద్రన్న, ప్రభాకర్, ఆనంద్, గంగామణి, శంకర్ మహాసభలో కార్మికుల కనీస వేతనాలు, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యాలు, ఉద్యోగ భద్రత తదితర అంశాలపై చర్చలు జరిగాయి. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా భవిష్యత్తులో పోరాటాలకు సన్నద్ధం కావాలని నిర్ణయాలు కూడా తీసుకున్నారు. ఈ మహాసభకు జిల్లా అంతటా పెద్ద సంఖ్యలో సంఘటిత, అసంఘటిత కార్మికులు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.





## గంజాయి పండించి మరియు అమ్ముతున్న ముగ్గురు వ్యక్తులు పైన కేసు నమోదు

**వాంకిడి, డిసెంబర్03(ప్రజాజ్యోతి )** వాంకిడి మండలం జైత్పూర్ గ్రామ శివారు లో పత్తి చేనులలో గంజాయి పండించిన ముగ్గురు వ్యక్తులు 1: బోర్కుటే సుభాష్ తం. లక్ష్మణ్, వయసు 40 సం. లు, కులం అరే, వృత్తి వ్యవసాయం, ని. జైత్పూర్ గ్రామము వాంకిడి మండలము 2.గుర్నులే సురేష్, తం. వాగు, వయసు 40 సం. లు. కులం బారే, వృత్తి వ్యవసాయం, ని. ఆగర్వాడ గ్రామము, కెరమెరి మండలము ప్రస్తుతము జైత్పూర్ గ్రామము వాంకిడి మండలము 3.ఆత్రం భీము, తం. లింగు వయసు 58 సం. లు. కులం కోలామ్, ని. బుధలఘాట్ గ్రామము, ఆసిఫాబాద్ వద్ద నుండి 16 గంజాయి మొక్కల్ని మరియు 2.6 కిలోల ఎండు గంజాయిని స్వాదినపరుచుకున్నాము. వీటి విలువ అందాజ రూ 2, 25, 000/-. అలాగే గంజాయి పండించిన, అమ్మిన మరియు త్రాగే వారి పైన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం" అని తెలిపారు.

## ఆలయ అభివృద్ధికి మాజీ ఎంపీపీ వాంకిడి నుండి 10 వేల విరాళం

**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 02 ప్రజా జ్యోతి:** వాంకిడి మండలంలోని ఇందని గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న శ్రీ విట్టల్%-%రుక్మిణి దేవాలయంలో గీత జయంతి మహోత్సవం మంగళవారం భక్తివాతావరణంలో ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీపీ వాంకిడి ముఖ్య అతిథిగా హాజరై ఆలయ కార్యక్రమాలలో పాల్గొన్నారు. మహోత్సవ సందర్భంగా ఆలయ అభివృద్ధి కోసం తనవంతు సహకారంగా 10,000 విరాళాన్ని ఆలయ కమిటీకి అందజేశారు. ఆయన మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధిలో దేవాలయాలు కూడా ముఖ్య పాత్ర పోషిస్తాయని, భక్తుల భాగస్వామ్యం పెరిగిన కొద్దీ ఆలయాలు మరింత అభివృద్ధి చెందుతాయని అన్నారు. భక్తుల ఆదరణతో ఆలయ కార్యక్రమాలు విశిష్టంగా కొనసాగుతున్నాయని వ్యాఖ్యానించారు. శ్రీ విట్టల్%-%రుక్మిణి ఆలయం ప్రాంతీయ భక్తులకు ఆధ్యాత్మిక స్థైర్యం కలిగించే ప్రదేశమని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు తనవంతు సహకారం అందిస్తానని మాజీ ఎంపీపీ తెలిపారు. గీత జయంతి మహోత్సవం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, భజన మండలీల ప్రదర్శనలు నిర్వహించగా, ప్రాంతీయ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, స్థానికులు మాజీ ఎంపీపీ సహకారాన్ని అభినందించారు.



## ఆశ్రమ గిరిజన హాస్టల్ వర్కర్ల పెండింగ్ వేతనాలు ఇతర సమస్యలు పరిష్కరించాలి

- గిరిజన శాఖ అనుమతులు లేనిది స్వచ్ఛంద సంస్థలతో పనులు చేయించవద్దు
- దుంపల రంజిత్ కుమార్, సీఐటీయు జిల్లా కార్యదర్శి
- గిరిజన శాఖ జిల్లా ఇంచార్జి డిప్యూటీ డైరెక్టర్ రమాదేవికి వినతిపత్రం

**మంచిర్యాల ,02,డిసెంబర్ , (ప్రజాజ్యోతి ) :** ఆశ్రమ గిరిజన హాస్టల్ వర్కర్ల పెండింగ్ వేతనాలు ఇతర సమస్యలు పరిష్కరించాలని, గిరిజన శాఖ అనుమతులు లేనిది స్వచ్ఛంద సంస్థలతో పనులు చేయించవద్దని సీఐటీయు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ కోరారు . ఈ మేరకు గిరిజన శాఖ జిల్లా ఇంచార్జి డిప్యూటీ డైరెక్టర్ రమాదేవికి మంగళవారం వినతిపత్రం ఇచ్చారు .ఈ సంధర్భంగా దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ, మంచిర్యాల జిల్లాలోని గిరిజన సంక్షేమ హాస్టళ్లలో పని చేస్తున్న డైలీ వైజ్, పార్ట్ టైం వర్కర్లకు గత 4 నెలలుగా వేతనాలు రావడంలేదని, అదే విదంగా జిల్లాలోని కొన్ని హాస్టలల్లో విద్యాదన్ సంస్థ నిర్వాహకులు న్యూట్రి గార్డెన్ పేరుతో కూరగాయలు పెంచడానికి హాస్టల్స్ ప్రాంగణంలో నేలను చదును చేసి వర్కర్లను పెట్టి పనులు చేపిస్తున్నారన్నారు . గిరిజన సంక్షేమశాఖ ఐటీడీఏ ద్వారా ఈ స్వచ్ఛంద సంస్థకు అనుమతుల విషయం గురించి ఐటీడీఏ గిరిజన శాఖ అధికారులతో మాట్లాడితే దీనిపై



పూర్తి సమాచారం మాకు తెలియదని అంటున్నరని, గిరిజన శాఖ నుంచి ఎలాంటి అనుమతులు లేనిది స్వచ్ఛంద సంస్థ యొక్క సేవలను సంక్షేమ హాస్టల్లో చేయనివ్వద్దని, ఇప్పటికైన జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధికారులు స్పందించి స్వచ్ఛంద సంస్థల సేవలపై వాటి అనుమతులపై తెలుసుకొని తగు చర్యలు తీసుకోవాలని కోరారు . ఈ కార్యక్రమంలో మౌలాలి సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు , మహేందర్ సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

## దివ్యాంగులలో ఆత్మస్థైర్యాన్ని నింపేలా జిల్లా స్థాయి క్రీడా పోటీలు

- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య

**మంచిర్యాల ,02,డిసెంబర్ , (ప్రజాజ్యోతి ) :** దివ్యాంగులలో ఆత్మస్థైర్యాన్ని నింపేలా జిల్లాస్థాయి క్రీడా పోటీలు నిర్వహించడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో జిల్లా మహిళ, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్ ల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన జిల్లా స్థాయి ఆటల పోటీలకు జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి హనుమంత రెడ్డి, జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్ లతో కలిసి హాజరై జెండా ఊపి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, దివ్యాంగులకు జిల్లాస్థాయి ఆటల పోటీలు నిర్వహించడం ద్వారా వారిలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించడం జరుగుతుందన్నారు. దివ్యాంగ క్రీడాకారులు పోటీలలో నైపుణ్యం ప్రదర్శించాలని, జిల్లాలోని దివ్యాంగులకు జూనియర్స్ నాగ 18 సంవత్సరాల లోపు బాల బాలికలకు వేరువేరుగా, సీనియర్స్ అనగా 18 సంవత్సరాల నుంఛి



54 సంవత్సరాల వరకు మహిళలు, పురుషులకు వేరువేరుగా వివిధ విభాగాలలో ఆటల పోటీలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిల్లా స్థాయిలో గెలుపొందిన విజేతలను రాష్ట్రస్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందన్నారు. అంధులకు రన్నింగ్, షార్ట్ పుట్, చెస్, బధిరులకు రన్నింగ్, షార్ట్ పుట్, జావెలిన్ త్రో, శారీరక దివ్యాంగులకు షార్ట్ పుట్, జావెలిన్ త్రో, క్యారమ్స్, బుద్ధి మాంద్యం దివ్యాంగులకు రన్నింగ్, షార్ట్ పుట్ విభాగాలలో పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, దివ్యాంగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు, దివ్యాంగ క్రీడాకారులు పాల్గొన్నారు.

## వాంకిడి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా బస్కి పేంటు ఎంపిక

**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 02 ప్రజా జ్యోతి:** వాంకిడి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికి కాంగ్రెస్ పార్టీ అధికారికంగా సెల్వట్ కార్ పేంటు (బస్కి పేంటు)ను అభ్యర్థిగా ప్రకటించింది. పార్టీ గెలుపును లక్ష్యంగా పెట్టుకుని మండల కాంగ్రెస్ శ్రేణులు సమైక్యంగా పనిచేయాలని జిల్లా పార్టీ నాయకత్వం సూచించింది. ఈ సందర్భంగా ఆసిఫాబాద్ డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ, మాజీ డీసీసీ అధ్యక్షులు కొక్కిరాల విశ్వప్రసాద్ రావు, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుర్నూలే నారాయణ, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు మండోకర్ అనిల్, మాజీ సింగిల్ విండో చైర్మన్ మండోకర్ దాదాజీ, ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు జాబారే గణేష్ తదితరులు మాట్లాడుతూవాంకిడి గ్రామ అభివృద్ధి కోసం, కాంగ్రెస్ పార్టీ విజయానికి అందరూ ఒకే తాటిపై పని చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా ఎంపికైన సెల్వట్ కార్ పేంటు (బస్కి పేంటు) మాట్లాడుతూ "వాంకిడి సర్పంచ్ అభ్యర్థిగా అవకాశం ఇచ్చిన కాంగ్రెస్ అధిష్టానానికి, మండల%-%టౌన్ నాయకులకు, పార్టీ శ్రేణులకు మరియు నాకు తోడుగా నిలిచే కార్యకర్తలకు హృదయపూర్వక పాదాభివందనం తెలియజేస్తున్నాను. పార్టీ గెలుపు కోసం శక్తిమేరకు కృషి చేస్తాను" అని తెలిపారు. సర్పంచ్ అభ్యర్థి ప్రకటించడంతో వాంకిడి కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పార్టీ బలోపేతానికి కట్టుబడి పని చేయనున్నట్టు నాయకులు స్పష్టం చేశారు.



# నామినేషన్ ప్రక్రియ సజావుగా నిర్వహించాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్
- రెండవ విడత రెండు రోజుల్లో సర్పంచ్ పదవికి 301
- వార్డ్ మెంబర్లకు 739 నామినేషన్ లు



**మంచిర్యాల ,02,డిసెంబర్ , (ప్రజాజ్యోతి ) :** రాష్ట్రంలో 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో అన్ని రోజుల నామినేషన్ ల ప్రక్రియ సజావుగా జరిగేల నామినేషన్ లను తీసుకుంటున్న కేంద్రాలను సందర్శిస్తూ అధికారులకు తగిన ఆదేశాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ జారీ చేస్తున్నారు . నామినేషన్ ప్రక్రియ సజావుగా నిర్వహించాలని, నామినేషన్ ప్రక్రియ నుంచి ఎన్నికల ఫలితాలు ప్రకటించే వరకు ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్, నామినేషన్ల పరిశీలన, పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా, పోస్టల్ బ్యాలెట్ పంపిణీ, ఫోటో ఓటర్ స్లిప్పుల పంపిణీ, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, ఓటింగ్ నిర్వహణ ప్రక్రియ, ఫలితాలు వంటి ప్రతి అంశంపై అప్రమత్తంగా ఉండాలని చెబుతున్నారు. నామినేషన్ ప్రక్రియలో అభ్యర్థులు సమర్పించిన పత్రాలను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి క్షుణ్ణంగా పరిశీలించాలని, నిర్ణీత గడువు దాటిన తర్వాత వచ్చే నామినేషన్లను తీసుకోకూడదని, రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. నామినేషన్లు పరిశీలించి అర్హులు, అనర్హుల జాబితాలో పూర్తి వివరాలతో రూపొందించాలని, ప్రతి అభ్యర్థి తప్పనిసరిగా నూతన బ్యాంకు ఖాతా వివరాలు సమర్పించాలని తెలిపారు. ఎన్నికల గుర్తుల కేటాయింపులు జాగ్రత్త వహించాలని, ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని నియమించుకోవాలని, హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని , ఎన్నికల ప్రక్రియ నిర్వహణకు అవసరమైన సామాగ్రి జిల్లాలో అందుబాటులో ఉందని, అవసరం మేరకు వినియోగించుకోవాలని విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలని ఎన్నికల అధికారి కుమార్ దీపక్ స్పష్టం చేశారు .

**రెండవ దశ నామినేషన్ రెండు రోజుల వివరాలు ....**

తెలంగాణ రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల రెండో దశ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ గత నెల ఆదివారం (30 న) ప్రారంభమైంది. మంగళవారం (డిసెంబర్ 2) వరకు నామినేషన్లను స్వీకరిస్తున్నారు. నేడు( డిసెంబర్ 3న ) నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. డిసెంబర్ 5న నామినేషన్ తేదీగా అధికారులు వివరాలు తీసుకొని అభ్యర్థుల జాబితాలో ప్రకటిస్తారు. ఈనెల 14న రెండో దశ పోలింగ్ జరగనున్నది. మంచిర్యాల జిల్లాలో పంచాయతీ ఎన్నికల రెండవ దశ నామినేషన్ల స్వీకరణ జిల్లాలోని ఏడు మండలాల్లో సజావుగా సాగుతోంది. మొదటిరోజు అనగా ఆదివారం 114 సర్పంచ్ పదవులకు 45 మంది అబ్యార్తులు నామినేషన్ వేశారు. ఇక వార్డ్ మెంబర్లు 996 కు 30 మంది అబ్యార్తులు నామినేషన్ వేశారు. ఇక రెండో రోజు సోమవారం దాఖలు అయిన సర్పంచ్ అభ్యర్థుల మండలాల వివరాల ప్రకారం, బెల్లంపల్లి లో 46, భీమిని లో 28, కన్నెపల్లిలో 30 కాసిపేటలో 32 నెలలో 48 తాండూరులో 45, వేమనపల్లి లో 27, వంతున 256 మంది సర్పంచు పదవికి అభ్యర్థులు నమేనేషన్ దాఖలు చేశారు. ఓవరాల్ గా మొదటి దశ ర రెండు రోజులకు 301 మంది నామేనేషన్ వేశారు. ఇక వార్డు మెంబర్ల కోసం నామేనేషన్ చేసిన అభ్యర్థుల వివరాలు మండలాల వారిగా, బెల్లంపల్లిలో 134, భీమిని లో 71, కన్నెపల్లిలో 87, కాసిపేటలో 70, నెన్నెల్ లో 131, తాండూరులో 142, వేమనపల్లిలో 74 వంతున 709 మంది అభ్యర్థులు నామినేషన్ వేశారు. మూడవ రోజు మంగళవారం నామినేషన్ వివరాలు రావలసి ఉన్నది.

# కొమురం భీం ఆసిఫాబాద్ డీసీసీ ప్రెసిడెంట్ గా నియామక పత్రం అందుకున్న సుగుణక్క

**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 02 ప్రజా జ్యోతి:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సమావేశం మంగళవారం హైదరాబాదులోని గాంధీ భవన్‌లో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క సహా పలువురు నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొమురం భీం%-%ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షురాలిగా నూతనంగా నియమితులైన ఆత్రం సుగుణక్కకు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ చేతుల మీదుగా అధికారిక నియామక పత్రం అందజేశారు. నియామక పత్రం అందుకున్న వెంటనే పార్టీ శ్రేణుల్లో హర్షోద్వేగాలు వ్యక్తమయ్యాయి. ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ.. “పార్టీ కేంద్ర నాయకత్వం, రాష్ట్ర నాయకత్వం నాపై ఉంచిన నమ్మకానికి హృదయపూర్వక ధన్యవాదాలు. డీసీసీ అధ్యక్షురాలిగా వచ్చిన బాధ్యతను శ్రద్ధగా, నిజాయితీగా నిర్వర్తిస్తాను. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం జిల్లా వ్యాప్తంగా నాయకులను, కార్యకర్తలను ఒకే తాటిపైకి తెచ్చి ముందుకు సాగుతాను. రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం సమన్వయంతో కృషి చేస్తాము” అని పేర్కొన్నారు. జిల్లాలో పార్టీ కార్యకలాపాలు మరింత చురుకుదనం సంతరించుకున్న నేపథ్యంలో డీసీసీ అధ్యక్షురాలిగా సుగుణ నియామకం ప్రాధాన్యం సంతరించుకుంది





# చింతలమానేపల్లి గ్రామంలో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి మేకలపోషక్క ను గెలిపించండి....

**చింతలమానేపల్లి:డిసెంబర్ 02,(ప్రజాజ్యోతి):** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి మేకలపోషక్కను, భారీ మెజారిటీతో గెలిపించి గ్రామ అభివృద్ధికి దోహదం చేయాలని,ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విట్టల్ పిలుపునిచ్చారు. గ్రామాభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, ప్రజల సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ విజయం అవసరమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ డుబ్బుల నానయ్య, కాంగ్రెస్ పార్టీ వార్డు అభ్యర్థులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని మేకలపోషక్క కి ఐక్యమత్యంగా మద్దతును ప్రకటించారు. గ్రామం అభివృద్ధి దిశగా కాంగ్రెస్ చేత తిరుగులేని విజయం సాధించాలనే, సంకల్పంతో ఈ సభ ఉత్తేజంగా నిర్వహించబడింది.

# సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు 2024-25 కు సంబంధించిన దీపావళి బోనస్, లాభాల వాటా వెంటనే చెల్లించాలి

**సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం**

**మంచిర్యాల, 2,డిసెంబర్ (ప్రజాజ్యోతి):** సింగరేణి యాజమాన్యానికి వచ్చిన లాభాల్లో విశ్రాంత ఉద్యోగులకు 2024-25 కు సంబందించిన వాటా, అదే విధంగా దీపావళి బోనస్ లను వెంటనే విశ్రాంత ఉద్యోగులకు వెంటనే చెల్లించాలని మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య కోరారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో మంగళవారం జరిగిన సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం సమావేశం లో సింగరేణి యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ, సింగరేణి కంపెనీ లో 30 సంవత్సరాలు విధులు నిర్వహించి అనారోగ్య కారణాల వల్ల మెడికల్ అన్ఫిట్ అయిన విశ్రాంత ఉద్యోగులకు అదేవిధంగా పదవి విరమణ పొందిన సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు 2024-25 కు సంబంధించిన దీపావళి బోనస్, యాజమాన్యానికి వచ్చిన లాభాల వాటా ను విశ్రాంత ఉద్యోగులకు వెంటనే చెల్లించాలన్నారు. విశ్రాంత ఉద్యోగులకు దీపావళి బోనస్, లాభాల వాటా చెల్లించి విశ్రాంత ఉద్యోగుల కుటుంబాలకు ఆర్థిక తోడుపాటు అందించే విధంగా వారికి సంబంధించిన వారికి రావాల్సిన బకాయిలన్ని వెంటనే చెల్లించే విధంగా కృషి చేయాలని సింగరేణి సి అండ్ ఎండీ బలరాం నాయక్ ను కోరారు. ఈ సమావేశంలో అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు చిప్ప రామస్వామి, అడిచర్ల రాజేశం, ప్రసాద్, సత్తన్న తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికలపై స్పెషల్ స్టోరీ!

**మంచిర్యాలరూరల్ డిసెంబర్02(ప్రజాజ్యోతి):** స్థానిక సంస్థల ఎన్నికలు(గ్రామ ప్రజాస్వామ్య దిక్సూచి అభివృద్ధి, రాజకీయ బలం,కుల సమీకరణాలకు నడివీధి,స్థానిక సంస్థల ఎన్నికలు అంటే చాలామంది చిన్న ఎన్నికలుగా భావించినా వాస్తవానికి ఇవి దేశ ప్రజాస్వామ్యానికి కళేబరాన్ని ఇస్తాయి.(గ్రామ పంచాయతీలు,మండల పరిషత్తులు, జడ్పీలు,మున్సిపాలిటీలు ఇవి కేవలం ఎన్నికైన కమిటీలు కాదు, ప్రజల రోజు వారి సమస్యలకు తక్షణ పరిష్కారం చూపే శక్తికేంద్రాలు. రాష్ట్రం%-%కేంద్రం పాలన ప్రజల వరకు చేరే చివరి మెట్టు కూడా ఇవే.అందుకే స్థానిక సంస్థల ఎన్నికలు ప్రతిసారీ రాష్ట్ర రాజకీయాల్లోనూ ప్రత్యేక ప్రాధాన్యంతో నిలుస్తాయి. గ్రామస్థాయిలో జరిగే ఎన్నికల్లో అభ్యర్థి వ్యక్తిత్వం, పనిచేసే శైలి, వీటి ప్రాధాన్యం అపారంగా ఉంటుంది.గత కొన్నేళ్లుగా ఓటర్లు పార్టీ గుర్తుల కంటే అభ్యర్థి పనితీరుపైనే దృష్టి పెడుతున్నారు."ఎవరితో పనిచేయడం సులువు","ఎవరు ప్రతి రోజూ అందుబాటులో ఉంటారు","ఎవరి చేత గ్రామం అభివృద్ధి చెందుతుంది"అన్న ప్రశ్నలకే ఓటర్లు మరింత ప్రాధాన్యం ఇస్తున్న తీరు బలపడుతోంది. పంచాయతీ రాజ్ చట్టం సంస్కరణలతో సర్పంచ్‌కు నిధుల వినియోగంలో అధిక అధికారాలు,గ్రామాభివృద్ధి ప్రణాళికల ఎంపిక,ప్రజా సంక్షేమ పనుల పర్యవేక్షణ వంటివి పెరగడంతో ఈపదవి స్థానిక రాజకీయాల్లో అత్యంత ప్రతిష్ఠాత్మకమైంది.

**పార్టీల ప్రతిష్టకు కేంద్రబిందువు**

స్థానిక సంస్థల ఎన్నికలు ప్రధాన పార్టీలకు తీవ్రమైన ప్రతిష్ట పోరాటం,గ్రామస్థాయి బూత్ శక్తిని అంచనా వేసే అవకాశం.రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు రాజకీయ పల్స్‌ను కొలిచే సమయం.స్థానిక నేతల ప్రభావాన్ని అంచనా వేయగల అసలు వేదిక ఒక గ్రామంలో, ఒక మండలంలో మంచి ఫలితాలు సాధించిన పార్టీ జిల్లా%-%రాష్ట్ర స్థాయిలోనూ బలంగా నిలుస్తుంది. అందువల్ల ప్రతి పార్టీ కూడా స్థానిక ఎన్నికలను చిన్నగా తీసుకోదు.

**కుల సమీకరణాలు విజయానికి ఫ్యాక్టర్**

గ్రామాల్లో కుల ఆధారిత ఓటింగ్ మూడ్ ఇప్పటికీ బలంగానే ప్రభవిస్తుంది. ప్రతి గ్రామంలో ఎవరి కులానికి ఎంత ఓటు ఉంది,ఎవరి అభ్యర్థి నిలబడ్డాడు, ఎవరు విభేదించారు.ఇవన్నీ ఎన్నికల వ్యూహంలో కీలక అంశాలు.ప్రత్యర్థులు ఒక్క కుల ఓటును చీల్చగలిగితే ఒక్క గ్రామంలో ఎన్నికల ఫలితాలు మారిపోవడం సహజం.కుల రాజకీయాలు కొన్నిసార్లు అభివృద్ధిని పక్కన పెట్టి మరీ ఆధిపత్య పోరులోకి మారిపోతాయి. అయినా కూడా అభివృద్ధి పనులు పేలవమైతే ఆ కుల మద్దతు కూడా తిరగబడే సందర్భాలు ఉన్నాయి.స్థానిక ఆర్థిక అభివృద్ధి ఎన్నికల ద్వారా నిర్ణయం స్థానిక సంస్థలు గెలుపొందితే 15వ ఆర్థిక సంఘం నిధులు గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి గ్రాంట్లు డీఎంఎఫ్టీ/ఎస్‌సీఆర్ /కంపెనీల సిఎస్ఆర్ నిధులు(గ్రామాభివృద్ధి మిషన్ పథకాలు వీటి వినియోగం కొత్త నాయకత్వం చేతుల్లోకి వెళ్లుతుంది.ఒక్క సర్పంచ్ లేదా ఒక్క చైర్మన్ పనితీరు%ా% గ్రామ%-%నగరాల అభివృద్ధిని సంవత్సరాల పాటు నిర్ణయిస్తుంది.అందుకే ఓటరు కూడా "ఎలక్షన్ అయిపోయాక పని చేసే నాయకుడే కావాలి"అనే తీరికే ఓటేస్తున్నారు.

**ఎన్నికలలో డబ్బు, ప్రభావం, కుట్రలు**

స్థానిక ఎన్నికల్లో డబ్బు ప్రభావం, ఒత్తిళ్లు, కుట్రలు కొత్తేమీ కాదు.కొన్ని గ్రామాల్లో ఓటర్లను సమూహాలుగా నియంత్రించడం,కుల పెద్దలతో ఒప్పందాలు,ఓటుకు డబ్బు పంచడం,చివరి గంటలో అభ్యర్థులను వెనక్కి తీసే ఒత్తిళ్ళు ,,వంటి రాజకీయ చేష్టలు విస్తారంగా కనిపిస్తాయి.అయినా కూడా చాలా చోట్ల అవగాహన పెరగడం వల్ల ప్రజలు అసలు అభివృద్ధిని ఆధారంగా తీసుకుంటూ నిర్ణయం తీసుకునే తీరు బలపడుతోంది.

**ప్రజల మూడ్‌పార్టీ కంటే పనికి ఓటు**

ఇటీవలి సంవత్సరాల్లో ప్రజల్లో స్పష్టమైన ధోరణి అభివృద్ధి చేసినవారికి ఓటు,అవినీతి ఉన్నవారికి నో,అందుబాటులో ఉండే నాయకులకు అవకాశాలు,గ్రామం%-%నగరంలో మార్పులు తీసుకువచ్చే వారికే అధిక మద్దతు,"స్థానిక ఎన్నికల్లో ప్రజల తీర్పే పెద్ద ఎన్నికల్లో రాజకీయ ధోరణిని నిర్ణయిస్తుంది.

**"సమాజ మార్పుకు పునాది గ్రామ ప్రజాస్వామ్యం**

గ్రామంలో చిన్న ఓటు మార్పు పెద్ద రాజకీయ మార్పుకు దారితీస్తుంది.స్థానిక సంస్థల ఎన్నికలు కేవలం నాయకుల గెలుపు%-%ఓటమి కాదు%ా%గ్రామ ప్రజాస్వామ్య బలం, స్థానిక అభివృద్ధి పునాది, రాజకీయ సమీకరణాల అద్దం.అభివృద్ధి, నిజాయితీ, నాయకత్వంఈ మూడు ఉన్నచోటే స్థానిక సంస్థల ఎన్నికలు ప్రజలకు నిజమైన శక్తిని ఇస్తాయి.



## బాల ప్రతిభ కళా ఉత్సవ్ పోస్టర్ ఆవిష్కరణ.

**మందమర్రి, డిసెంబర్ 02(ప్రజాజ్యోతి):** మందమర్రి పట్టణంలో టాలెంట్ కల్చరల్ ఆర్ట్స్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించనున్న బాల ప్రతిభ కళా ఉత్సవ్ సాంస్కృతిక పోటీల పోస్టర్‌ను పట్టణ ఎస్సై రాజశేఖర్ మంగళవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు సునార్కర్ రాంబాబు, ఎస్సై రాజశేఖర్ మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమకారుడు, సీనియర్ జర్నలిస్ట్ స్వర్గీయ మునీర్ పేరుతో సీ.ఈ.ఆర్ క్లబ్ వేదికగా రాబోయే శనివారం సాంస్కృతిక పోటీలను ఘనంగా నిర్వహించనున్నట్టు తెలిపారు.కోల్‌బెల్ట్ ప్రాంతంలో కళాకారులకు కొదవలేదని, చదువుతో పాటు పిల్లలు తమ ఇష్ట రంగాల్లో రాణించేందుకు ఇటువంటి వేదికలు దోహదం చేస్తాయని ఎస్సై రాజశేఖర్ అన్నారు.ఈ కార్యక్రమంలో టాలెంట్ కల్చరల్ ఆర్ట్స్ సలహాదారులు మద్ది వేణుగోపాల్ గౌడ్, కార్యక్రమ ఇంచార్జి ముదారపు శేఖర్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## కొమురం భీం ఆసిఫాబాద్ డీసీ సీ అధ్యక్షురాలిగా నియామక పత్రం అందుకున్న ఆత్రం సుగు ణక్క

**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 2,( ప్రజా జ్యోతి) :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన మంగళవారం హైదరాబాదులోని గాంధీ భవ న్‌లో టీపీసీసీ కార్యవర్గ సమా వేశం జరిగింది. ఈ సమావేశం లో టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క పాల్గొన్నా రు.ఈ సందర్భంగా కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలిగా నూతన నంగా నియమితులైన సుగుణ క్కకు టీపీసీసీ అధ్యక్షులు మ హేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ చేతుల మీదుగా అధికారిక నియామక పత్రం అందజే శా రు. ఈ సందర్భంగా సుగు ణ క్క మాట్లాడుతూ పార్టీ కేంద్ర నాయకత్వం, రాష్ట్ర నాయక త్వం నాపై ఉంచిన నమ్మకానికి హృదయపూర్వక ధన్యవాదా లు. డీసీసీ అధ్యక్షురాలిగా నా కు వచ్చిన ఈ బాధ్యతను శ్రద్ధ గా నిజాయితీగా నిర్వర్తిస్తాను. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం జిల్లా వ్యాప్తంగా నాయకులను, కార్యకర్తలను కలుపుకొని పో తూ ముందుకు సాగుతాను. వచ్చే స్థానిక ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం సమన్వయంతో కృషి చేస్తామని అన్నారు.

## బీఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీలకు రాజీనామా చేసి బీజేపీ లో చేరిక

- పంచాయతీ ఎన్నికల వేళ పార్టీ మార్పుల పర్వం
- రసవత్తరంగా మారనున్న ఎన్నికలు
- చాలా చోట్ల ఏకగ్రీవంగా మారిన గ్రామ పంచాయతీలు

**నిర్మల్, డిసెంబర్ 02 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా సోన్ మండలం సంగంపేట్ గ్రామ తాజామాజీ సర్పంచ్ మారి విలాస్ తో పాటు ముఖ్య నాయకులు కస్తూరి నారాయణ, ద్యావత్ శ్రీనివాస్,ద్యావత్ ప్రశాంత్, కస్తూరి శ్రీనివాస్, తాళ్ళ ప్రవీణ్, బంక మనికిరణ్, జొర్రిగ సంతోష్, బంక అన్వేష్ , సంఘం గణేష్, సంగెం ప్రశాంత్, తో పాటు 30 మంది యువకులు, కార్యకర్తలు బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సమక్షంలో భారతీయ జనత పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సరికెల గంగన్న, మండల అధ్యక్షులు మార గంగారెడ్డి, నాయకులు అంకం శ్రీనివాస్, సుధాకర్ రెడ్డి, భీమ్ రావు, ద్యావతి ప్రశాంత్, తో పాటు మండల గ్రామ బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







## విద్యార్థులకు గుణాత్మక విద్య ను అందించాలి

**ఉట్నూర్ సమగ్ర గిరిజన అభి వృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఇంచార్జ్ యువరాజ్ మర్మాట్**

**ఆదిలాబాద్ బ్యూరో,డిసెంబర్ 2, (ప్రజా జ్యోతి) :** ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యనభ్య సి స్తున్న విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలని ఉట్నూ ర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సం స్థ ప్రాజెక్టు అధికారి ఇంచార్జ్ యువరాజ్ మర్మాట్ అన్నారు. మంగళవారం ఆదిలాబాద్ జిల్లా ఆదిలాబాద్ మండలం లోని గిరిజన ఆశ్రమ పాఠశాల వాన్వాట్ (బాలురు) గిరిజన ఆశ్రమ పాఠశాల మామిడి ప ల్లి (బాలికలు) గిరిజన ఆశ్రమ పాఠశాల ఛీఛీదరి ఖానాపూర్ ను సందర్శించి రిజిస్టర్లు, తరగ తిగదులు, ఆశ్రమ పాఠశాలల ను మధ్యాహ్న భోజనం నాణ్య త, పరిసరాలను పరిశీలించా రు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అ ధికారి మాట్లాడుతూ విద్యారం గ బలోపేతం దిశగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుంద ని, ప్రభుత్వ పాఠశాలలు, సం క్షేమ వసతి గృహాలలో విద్యా ర్థులకు అవసరమైన సౌకర్యా లు కల్పించి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు నా ణ్యమైన విద్యతో పాటు ప్రతి రోజు మెనూ ప్రకారం పోషక వి లువలు గల ఆహారాన్ని అం దించాలని, విద్యార్థులకు అవ సరమైన ఐరన్, సి విటమిన్ టాబ్లెట్లను అందించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వ హించాలని తెలిపారు. పదవ తరగతి విద్యార్థులకు వంద శా తం ఉత్తీర్ణత పొందే విదంగా చూడాలని ఉపాధ్యాయులకి ఆదేశించారు, ఆర్ ఓ ప్లాంట్ ఎల్లపుడు పనిచేసే విధంగా చూడాలని సూచించారు, స బ్జెక్టుల వారీగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యా బో ధన చేయాలని తెలిపారు. దో మల వలన వ్యాపించే డెం గ్యూ, మలేరియా వంటి వ్యా ధులు ప్రబలకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, వసతి గృహ పరిసరాలలో నిత్యం పా రిశుధ్య కార్యక్రమాలు చేపట్టా లని తెలిపారు. చలి తీవ్రత ఎక్కువ ఉండడం వలన వి ద్యార్థులకు ఉదయం స్నానా నికి వేడి నీళ్లు అందుబాటులో ఉండే విధంగా చూడాలని ఉ పాధ్యాయులకు సూచించారు, ప్రతిరోజు వంటశాల, స్టోర్ రూ మ్, త్రాగునీరు, మరుగు దొడ్లు శుభ్రంగా ఉండేలా తగిన జాగ్ర త్తలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థుల అభ్యాసన సామ ర్థ్యాలను పరిశీలించారు. ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం తప్పనిసరిగా రావాలని ఉపా ధ్యాయులకు సూచించారు. వి ద్యార్థిని లతో రుచి కరమైన భోజనం పెడుతున్నారు లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అ ధికారులు తదితరులు పాల్గొన్నారు.




## కౌటాలలో తుపాకుల కలకలం వ్యాపారిని హతమార్చేందుకు వచ్చిన నిందితుడు అరెస్ట్



**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 02 ప్రజా జ్యోతి:** కౌటాలో తుపాకులతో సంచలనం సృష్టించిన వ్యక్తిని పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. ఈ విషయం గురించి ఎస్పీ నితికా పంత్ కౌటాల పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. మహారాష్ట్రలోని కౌటి%-%సాండ్గావ్ గ్రామానికి చెందిన కుర్బంకర్ అజయ్ తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో హిందీ సినిమాల ప్రభావంతో నేరపథంలో నడిచాడని ఎస్పీ తెలిపారు. ధనికులను బెదిరించి, భయపెట్టి అవసరమైతే హత్యచేసి డబ్బు వసూలు చేయాలనే ప్లాన్‌తో అజయ్ 11.06.2025న కౌటాలకు చెందిన ఓ వ్యాపారిని లక్ష్యంగా చేసుకున్నాడు. రూ.50 లక్షలు ఇవ్వాలని, ఇవ్వకపోతే కుటుంబ సభ్యులను చంపేస్తానని రెండు బెదిరింపు లేఖలు రాసి ఆ వ్యాపారి ఫెర్టిలైజర్ షాప్‌లో పెట్టాడు. వ్యాపారి స్పందించ కపోవడంతో యూట్యూబ్ వీడియోల ద్వారా బీహార్‌లో తుపాకులు దొరుకుతాయని తెలుసుకున్న అజయ్ జూలై చివరి వారం బీహార్ వెళ్లి, ఆగస్టు మొదటి వారం వరకు అక్కడే ఉండి బాబు సాహెబ్ కుమార్ వద్ద నుంచి రూ.55 వేలుకు ఒక పిస్టల్, రెండు మ్యాగజైన్లు, 20 బుల్లెట్లు, ఒక తపంచా మరియు ఒక బుల్లెట్ కొనుగోలు చేశాడు. అక్కడే షూటింగ్ ప్రాక్టీస్ చేసి మూడు బుల్లెట్లు ఫైర్ చేసిన ఖాళీ కోకలను కూడా తనతో తీసుకొచ్చాడు. తరువాత ప్రాణహిత నది ఒడ్డున మరొకసారి గాల్లోకి బుల్లెట్ ఫైర్ చేసి ప్రాక్టీస్ చేశాడు. 26.09.2025న కాగజ్‌నగర్ నుంచి మహారాష్ట్రకు వెళ్తున్న ట్రైన్‌లో ఒక వ్యక్తి ఫోన్ తీసుకుని, లక్ష్యంగా పెట్టుకున్న వ్యాపారికి కాల్ చేసి డబ్బులు ఇవ్వాలని, లేకుంటే చంపేస్తానని బెదిరించాడు. అయినా స్పందన రాకపోవడంతో 15.10.2025న రాత్రి వ్యాపారి తమ్ముడిపై పిస్టల్‌తో కాల్పులు జరిపాడు. అయితే గురి తప్పడంతో అక్కడి నుంచి పారిపోయాడు. మంగళవారం ఉదయం వ్యాపారిని షాపులోనే హత్య చేయాలనే ఉద్దేశంతో మూడు బుల్లెట్లతో పిస్టల్ తీసుకుని బైక్‌పై బయలుదేరిన అజయ్‌ను మార్గమధ్యంలో ఎన్నికల తనిఖీలో పోలీసులు అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి ఒక పిస్టల్, ఒక తంచా (దేశీ కట్ట), రెండు మ్యాగజైన్‌లు, 15 చిన్న బుల్లెట్లు, ఒక పెద్ద బుల్లెట్, ఐదు ఖాళీ కోకలు, సెల్‌ఫోన్, ఒక బైక్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వహీదుద్దీన్, కౌటాల సీఐ సంతోష్, ఎస్ఐ చంద్రశేఖర్, కాగజ్‌నగర్ రూరల్ ఎస్ఐ సందీప్ పాల్గొన్నారు.

## సంబరాలు నిర్వహించడం కాదు

**ఆరు గ్యారంటీతల అమలు సంగతి చూడండి**

**సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జగన్ సింగ్**



**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 2, (ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముం దేదు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన6 గ్యారంటీల హామీతో పాటు, 420 వాగ్దానాలు చేసిన రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి, రెండేండ్లు ముగిసి ముచ్చటగా మూడో ఏట ప్రవేశించే సందర్భాన డి సెంబర్ 1 నుండి9 వరకు ని ర్వహించే సంబరాలు జరుపు కోబోతున్నది. సంబరాలు అం బరాన్ని తాకొచ్చేమో! కానీ ప్ర జల బతుకులు మాత్రం మార లేదు. ఎన్నికలకు ముందు ఇ చ్చిన 6 గ్యారంటీలు అమలు కాలేదు. గ్యారంటీలకు వారం టు లేకపోతే ఎలా? ఇందిరమ్మ ఇండ్లు, ఆడ బిడ్డలకు 2500 రూ?లు, వృద్ధాప్య, వితంతు వుల పెన్షన్లను 4,000కు పెంచ డం, వికలాంగుల 3 వేల నుం డి 6 వేల రూపాయల పెంపు, రైతు రుణాల రద్దు, ఆటో కార్మి కులకు, వ్యవసాయ కూలీలకు ఏడాదికి 12 వేల రూ?ల జీవ న భృతి, మహాలక్ష్మి పథకం కిం ద నష్టపోయిన ఆటో కార్మికు ల కు ఆదుకుంటామని అన్నా రు. పనికి ఆదుకోవాలనీ డి మాండ్ చేశారు.నిరుద్యోగులకు నెలకు 3 వేల రూపాయల ని రుద్యోగ భృతి, పంటలకు బోన స్ సకాలంలో చెల్లించడం ఇవ న్నీ అమలుకు నోచుకోలేదని అన్నారు. యూరియా కోసం రై తులు రాష్ట్రంలో ముష్టి యు ద్ధాలు పడి, రైతు సేద్యం చేసి అర కోరా రపంట పండించి నారని,అలానే అకాల వర్షాల తో పత్తి, వరి, మొక్కజొన్న, సో యా తదితర పంటలు తడిసి పోయాయి. అసలే పంటలు ది గుబడి తక్కువపైగా వచ్చినవి పత్తిని సీసీఐ కొనుగోలు చేయ డానికి రైతులను ముప్పు తిప్ప లు పెడుతున్నది. పత్తి నల్లబ డిందని, తేమ శాతం ఎక్కువ వుందని కొనుగోలు నిరాకరిస్తు న్నారు. ఇదంతా రైతును మా ర్కెట్లో తక్కువగా అమ్ముకునే లా చేయడానని అన్నారు.దఆత రువాత సీసీఐ అధికారు లు, దళారులతో కుమ్మక్కై వాటాలు పంచుకుంటారని అన్నారు. మార్కెట్లోకి అమెరి కా పత్తి దిగుమతులపై వున్న 11 శాతం సుంకాలను డిసెంబ ర్ వరకు ఎత్తి వేసింది. మన పత్తికి రేటు రాకుండా చేసి, అ మెరికా పత్తిని దిగుమతి చేసు కోవడం రైతాంగానికి ద్రోహం చే యడమేనని అన్నారు. అలానే తడిసిన అన్ని రకాల పంటల ను కొనుగోలు చేయాలని, అ న్ని పంటలకు 500 రూపాయ లు బోనస్ ఇవ్వాలని, రబీ సీ జనకు వెంటనే రైతు భరోసా రైతులందరికి ఇవ్వాలని, 6 గ్యారంటీల అమలుకు కృషి చేయాలని ప్రభుత్వాన్ని డి మాం డ్ చేశారు.

# న్యాయ వాది పై కేసు నమోదు

**టు టౌన్ ఇన్స్పెక్టర్ కె.నాగరాజ**

**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 2, (ప్రజా జ్యోతి):** మహారాష్ట్ర పోలీసులు స్వాధీ నం చేసుకున్న కారును విడుద ల చేయిస్తానని మాయమాట లు చెప్పి నమ్మించి బాధితుడి నుంచి రూ.44 వేలు కాజేసి మోసం చేసిన ఘటనలో న్యాయవాది గుమస్తా తాహెర్ అ హ్మద్ ఖాన్ పై టూటౌన్ పోలీసులు సోమవారం కేసు నమో దు చేశారు. టూ టౌన్ ఇన్స్పెక్టర్‌కే. నాగరాజు తెలిపిన వివ రాల మేరకు ఆదిలాబాద్ పట్ట ణంలోని ఖుర్శిద్ నగర్ కు చెం దిన షేక్ అక్బర్ అలీ తన కారు లో పాన్ మసాలా తరలిస్తు న్నారనే ఆరోపణతో మహారా ష్ట్ర పోలీసులు మార్చి 18న కారు స్వాధీనం చేసుకొని కేసు న మోదు చేశారు. కారును విడు దల చేయిస్తానని ఆదిలాబాద్ ఖుర్షాపూర్ లో నివాసం ఉండే తాహెర్ అహ్మద్ ఖాన్ వారిని నమ్మించి విడతల వారీగా రూ. 44 వేలు తీసుకున్నాడు. కారు ను విడుదల చేయించ కపోగా బెదిరింపులకు పాల్పడుతున్నట్లు బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అరె స్ట్ చేశామని, కోర్టు ఆలదేశాను రిమాండ్ కు త రలించామన్నారు.

# సిఎం సభను విజయవంతం చేయండి





- ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంఛార్జి మంత్రి జూపల్లి
- కాంగ్రెస్ శ్రేణులతో ప్రత్యేక స మావేశం
- పెద్ద సంఖ్యలో హాజరైన పార్టీ శ్రేణులు
- సీయం సభ విజయవంతంపై శ్రేణులకు దిశానిర్దేశం

**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 2, (ప్రజా జ్యోతి):** తెలంగాణ ప్రజాప్రభుత్వ రెండే ళ్ల ప్రజాపాలన విజయోత్సవ సభను విజయవంతం చేసేం దుకు ఆదిలాబాద్ జిల్లా కాంగ్రె స్ శ్రేణులు కృషి చేయాలని రా ష్ట్ర పర్యాటక, ఎక్సైజ్, ఉమ్మ డి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి జూప్లలి కృష్ణారావు అ న్నారు. మంగళవారం ఆదిలా బాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇం చార్జి కంది శ్రీనివాస రెడ్డి క్యాం పు కార్యాలయం ప్రజా సేవాభ వన్ లో ఆయన పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో స మీక్షా సమావేశం నిర్వహించా రు. సీయం ఆదిలాబాద్ పర్య టన కు సంబంధించి శ్రేణులకు పలు అంశాలపై దిశానిర్దేశం చే శారు. అలాగే స్థానిక సంస్థల ఎ న్నికలలో కాంగ్రెస్ పార్టీ మద్ద తు దారుల అభ్యర్థుల గెలుపు కు అంతా కలిసికట్టుగా పనిచే యాలని సూచించారు. ఈ స మావేశంలో డీసీసీబీ చైర్మన్ అ డ్డి భోజారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లపూల నర్స య్య, మాజీ కేంద్ర మంత్రి వే ణుగోపాలచారి, మాజీ ఎంపీ సోయం బాపూరావు, ఆదిలా బాద్, బోథ్, ఆసిఫాబాద్, నిర్మ ల్ అసెంబ్లీ ఇంచార్జీలు కంది శ్రీనివాస రెడ్డి , ఆడె గజేందర్, శ్యాంనాయక్, శ్రీహరి రావు, ముడుపు దామోదర్ రెడ్డి, మా జీ డీసీసీ అధ్యక్షుడు సాజిద్ ఖాన్, గోక గణేష్ రెడ్డి, బోరం చు శ్రీకాంత్ రెడ్డి, గంద్రత్ సుజా త, యువజన కాంగ్రెస్ నాయ కులు , మహిళా విభాగం, కాం గ్రెస్ అనుబంధ సంఘాల నా యకులు కార్యకర్తలు పాల్గొ న్నారు.

# పట్టణంలో ముఖ్యమంత్రి పర్య టన సందర్భంగా ట్రాఫిక్ డైవర్షన్

**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 2, (ప్రజా జ్యోతి):** ఈ నెల 4 న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆది లాబాద్ పట్టణ పర్యటన సంద ర్భంగా ఆదిలాబాద్ పట్టణంలో పలు ట్రాఫిక్ డైవర్షన్లు ఉండను న్నట్లు వన్ టౌన్ సిఐ బి సునీల్ కుమార్ తెలిపారు. ట్రాఫిక్ ఆం క్షలు డిసెంబర్ 4వ తారీఖు ఉ దయం నుండి అమలులో ఉం డనున్నట్లు తెలిపారు. అంకో లి, తంతోలి వైపు నుండి వస్తు న్న గ్రామ ప్రజలు పట్టణంలోని కేఆర్కే కాలనీ మీదుగా, మావ ల పోలీస్ స్టేషన్ మీదుగా తిరు మల పెట్రోల్ బంక్ మీదుగా ప ట్టణానికి చేరుకోవాలని, కె ఆర్ ఆర్ కాలనీ, హ్యాండీక్యాప్డ్ కాల నీ ప్రజలకు అదే నియమాలు వర్తిస్తాయని తెలిపారు. స్థానిక ఏరోడ్రాం వద్ద నుండి ఇందిరా ప్రియదర్శిని స్టేడియం, కలెక్టర్ చౌరస్తా వరకు సాధారణ ప్రజ లకు అనుమతులు ఉండవని, ప్రజలు నిత్యవసర అవసరాల కు పట్టణంలోని అంతర్గత రో డ్లను వినియోగించుకోవాలని తెలిపారు. విఐపి వాహనాలు విఐపి వాహనాలు ఎన్టీఆర్ చౌ టు మీదుగా కాన్వెంట్ స్కూల్ ముందు నుండి శ్రీ సరస్వతి శి శు మందిర్, టిటిడి కళ్యాణ మండపానికి చేరుకోవాలి.




### సభాస్థలికి వచ్చే ప్రజలకు పార్కింగ్ ప్రదేశాలు

టు వీలర్ ప్రజలకు స్థానిక రా మ్ లీలా మైదానం, సైన్స్ డిగ్రీ కళాశాల, ఆటోలకు, కార్లకు ప ట్టణంలోని డైట్ కళాశాల మై దానం. వీఐపీలు, వీఐపీలు పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్, టిటిడి కళ్యాణ మం డపం వినియోగించుకోవాలని తెలిపారు. నిర్మల్ నుండి వచ్చే బస్సులు, భారీ వాహనాలకు పిట్టల వాడ, మావల పోలీస్ స్టేషన్ మీదుగా తెలంగాణ రె సిడెన్షియల్ బాయ్స్ జూని య ర్ కళాశాల లో పార్కింగ్. టు వీలర్లు, కార్లు, ఆటోలు తమకు కేటాయించిన పార్కింగ్ స్థలా ల లో పార్కింగ్ చేసిన తర్వాత నడక మార్గంలో ఓల్డ్ హౌసింగ్ బోర్డ్ దారిలో మీటింగ్ ప్రదేశా నికి చేరుకోవాలి.ప్రజలు తమ వాహనాలను పార్కింగ్ ప్రదే శాలలో నిలిపి నడుచుకుంటూ అంతర్గత రోడ్ల ద్వారా సభాస్థ లికి రావాలని తెలిపారు. నిర్దే శిత ప్రాంతాలలో తప్ప వేరే రూట్లలో, రోడ్డుపై పార్కింగ్ చే యరాదు. స్థానిక కలెక్టర్ చౌర స్తా నుండి ఇందిరా ప్రియదర్శిని స్టేడియం, ఏరోడ్రాం వరకు ట్రా ఫిక్ ఆంక్షలు ఉండనున్నట్లు ప్రజలు సహకరించాలని తెలి పారు.






## జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావుకి స్వాగతం పలికిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి

**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 2, (ప్రజా జ్యోతి):** ఈనెల 4 వతేదీన ఆదిలాబాద్ జిల్లాకేంద్రములో జరగనున్న సీఎం రేవంత్ రెడ్డి పర్యటన దృష్ట్యా ఏర్పాట్లను పర్యవేక్షిం చడానికి ఆదిలాబాద్ జిల్లా కేం ద్రానికి విచ్చిన జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీ జూపల్లి కృష్ణారావు ని మావల బైపాస్ వద్ద తెలం గాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్ర ధాన కార్యదర్శి బోరంచు శ్రీ కాంత్ రెడ్డి ఘన స్వాగతం ప లికారు. ఈ సందర్బంగా శాలు వాతో సన్మానించి స్వాగతం పలికారు. అనంతరం ఆయన తో కలిసి సభా స్థలి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్ర మంలో మాజీ ఎంపీ సోయం బాపూరావు, వేణుగోపాల చా రి, ఆదిలాబాద్, బోథ్, ఆసిఫా బాద్ నియోజకవర్గం ఇంచార్జీ లు కంది శ్రీనివాస్ రెడ్డి, ఆడే గజేందర్, శ్యామ్ నాయక్, మా జీ డిసిసి అధ్యక్షులు సాజిద్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంజీవ్ రెడ్డి, గం ద్రత్ సుజాత, గణేష్ రెడ్డి, సం తోష్ రావు , డేరా కృష్ణా రెడ్డి, మావల మండల అధ్యక్షులు ధర్మపురి చంద్ర శేఖర్, మాజీ వైస్ ఎంపిపి అట్ల గోవర్ధన్ రెడ్డి, రహీం ఖాన్, రెండ్ల రాజన్న , ప్ర వీణ్ రావుల, అలీమ్ ఖాన్ , సమీఉల్లా ఖాన్ , దినేష్ , అక్ష య్ తదితరులు ఉన్నారు.

## కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి

**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 2, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ఎక్సైజ్, పర్యా టక శాఖ, జిల్లా ఇంచార్జి మం త్రి జూపల్లి కృష్ణ రావు మంగళ వారం ఆదిలాబాద్ జిల్లా కేం ద్రంలోని కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయాన్ని సంద ర్శించారు. ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీ నివాస రెడ్డి కాంగ్రెస్ శ్రేణులతో కలిసి స్వాగత పలికారు. అనం తరం మంత్రి కి శాలువా కప్పి పుష్ప గుచ్చంతో సత్కరించా రు. కంది శ్రీనివాస రెడ్డి తో పా టు బోథ్ అసెంబ్లీ ఇంచార్జి ఆడే గజేందర్, మాజీ డీసీసీ అధ్య క్షులు సాజిత్ ఖాన్, కిసాన్ సె ల్ అధ్యక్షుడు బోరంచు శ్రీకాం త్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి, పలువురు నాయ కులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# రైజింగ్ తెలంగాణ నంబర్ వన్ లక్ష్యం

2 గంటల కు సీయం రేవంత్ రెడ్డి ఆదిలా బాద్ రానున్నట్టు తెలిపారు. సీయం నేతృత్వంలో ప్రజాప్రభుత్వం రెండేళ్ల ప్రజాపాలన విజ యోత్సవాలు జరుపుకుంటుం దన్నారు. ఆదిలాబాద్ అభివృ ద్ధికి ప్రత్యేక ప్రణాళిక సిద్ధమైన ట్టు తెలిపారు. దాదాపు 500 కోట్లతో ఇక్కడ పలు అభివృద్ధి పనులకు సీయం శంఖు స్థాప నలు చేయనున్నట్టు తెలిపా రు. పోలీస్ స్టాఫ్ క్వార్టర్స్, మ హిళల ఆర్థిక ప్రగతి కోసం పె ట్రోల్ బంకులు, స్కూల్ బిల్డిం గ్స్ లాంటి అభివృద్ధి పనులకు పునాది పడనుందన్నారు. అ లాగే మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ తదితర కార్యక్రమాలు చేపట్ట నున్నామ న్నారు. గత పదేళ్లలో కేసీఆర్ రాష్ట్రాన్ని అ ధోగతి పాలు చే శారన్నారు. గత 64 ఏళ్లలో ఏ ప్రభుత్వం చేయనంతగా రూ 8 లక్షల కోట్లు అప్పులు చేసి పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని విమర్శించారు. అ యినప్పటికీ ఆ అప్పుకు నెల నెలా వడ్డి చెల్లిస్తూ కూడా తమ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని ఏ మాత్రం విస్మరించకుండా రా ష్ట్రంలో అభివృద్ధి ఎక్కడా ఆగ కుండా ఇచ్చిన హామీలు నెర వేర్చుకుంటూ ముందుకు సా గుతుందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకపోయినా తె లంగాణ ప్రజానీకానికి ఈ రెం డేళ్ళలో ఎన్నో సంక్షేమ పథకా లు, రాష్ట్రంలో ఎన్నో అభివృ ద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నా రు. రైతు భరోసా, రుణమాఫీ, సన్నబియ్యం , నిరుద్యోగ యు వతకు ఉద్యోగాలు, ఉచిత కరెంట్, 500లకు గ్యాస్ సిలిం డర్, మహిళలకు ఉచిత బ స్సుప్రయాణం ఇలా రెండేళ్ళ ప్రజా పాలన లో ప్రభుత్వం చే సిన మంచి పనులకు గుర్తుగా ప్రజా పాలన విజయోత్సవాలు జరుపుకుంటున్నామన్నారు. విపక్షాలు ఎన్ని విమర్శలు చేసి నా అభివృద్ధి తోనే సమాధా నం చెబుతామన్నారు. గెలుపు తోనే నోళ్లు మూయిస్తామన్నా రు. రాష్ట్ర ప్రభత్వ పాలనకు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక రెఫ రెండమని ప్రజలు సరైన తీర్పు ఇవ్వబోతున్నారన్నకేటీఆర్ మాటలను బట్టి ఈ రెండేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం బాగా పని చే సిందని ఆయన గుర్తించాలన్నా రు. విపక్షాలు అబద్ధపు ఆరోప ణలు చేసినా బట్ట కాల్చి మీద వేసినా జజూబ్లీ హిల్స్ ప్రజలు రాష్ట్ర ప్రభుత్వ పనితీరు పై సంతృప్తి కరంగా ఉన్నారన్నా రు. జూబ్లీహిల్స్ లాంటి తీర్పే ప్రజలు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అనంతరం వచ్చే శాసనసభ ఎన్నికల్లో ఇవ్వబో తున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. చేసిన అభివృద్ధి ప్రజ లకు తెలియాలన్నారు. అందు కే ప్రజా పాలన విజయోత్సవాలు అన్నారు. జీడీపీ గణనీ యంగా పెరిగిందన్నారు. డి సెం బర్ 8,9 తేదీలలో హైదరాబాల్ లో రైజింగ్ తెలంగాణ నంబర్ వన్ 2047 కు రూపకల్పన జ రుగుతుందన్నారు. అందులో అన్నిరంగాల ఆర్థిక సంపద ఎ లా పెంపొందించాలన్న అంశా లపై చర్చ జరుపుతూ అందుకు తగిన కార్యాచరణ సిద్ధం చేస్తామన్నారు. పారిశ్రామికీకరణ కోసం ప్రపంచ దిగ్గజ సంస్థల ను ఆహ్వానిస్తున్నామన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మెరుగు పర్చి స్థూల ఉత్పత్తిని పెంచడ మే లక్ష్యంగా ప్రణాళికలు త యారు చేస్తున్నామన్నారు. రాష్ట్ర వార్షికాదాయం 16లక్షల కోట్లను 2047 నాటికి దాదాపు పదిహేనింతలు పెంచడంపై దృష్టి పెట్టామన్నారు. అదే రై జింగ్ తెలంగాణ నంబర్ వన్ 2047 లక్ష్యమన్నారు. మూడు క్యాటగిరీలుగా అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగేలా ప్రభు త్వం ఆలోచన చేస్తుందన్నారు. ఈ సభలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయా లని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చై ర్మన్ అడ్డి భోజారెడ్డి, మాజీ కేం ద్ర మంత్రి వేణుగోపాలచారి, మాజీ ఎంపీ సోయం బాపూరా వు, ఆదిలాబాద్, బోథ్, ఆసిఫా బాద్, నిర్మల్ అసెంబ్లీ ఇంచార్జీ లు కంది శ్రీనివాస రెడ్డి , ఆడె గజేందర్, శ్యాంనాయక్ , శ్రీహ రి రావు, మాజీ డీసీసీ అధ్యక్షు డు సాజిద్ ఖాన్, గోక గణేష్ రెడ్డి , బోరంచు శ్రీకాంత్ రెడ్డి, గంద్రత్ సుజాత, యువజన కాంగ్రెస్ నాయకులు , మహిళా విభాగం ,కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు కార్య కర్తలు పాల్గొన్నారు.



# త్రైమాసిక డెల్టా ర్యాంకింగ్స్ లో నార్నూర్ మండలం 4 గవ స్థానం

**ఆదిలాబాద్ బ్యూరో,డిసెంబర్ 8, (ప్ర జా జ్యోతి):** నీతి ఆయోగ్ విడుదల చేసిన 2025 సెప్టెంబర్ త్రైమాసిక డెల్టా ర్యాంకింగ్స్‌లో ఆదిలాబా ద్ జిల్లా నార్నూర్ మండలం దే శవ్యాప్తంగా ఉన్న 500 బ్లా క్ లలో 4వ స్థానం, అలాగే దక్షిణ భారతంలోని జోన్%-%3లో 1వ ర్యాంక్ సాధించిందని జిల్లా కలె క్టర్ రాజర్షి షా వెల్లడించారుఈ అసాధారణ ప్రదర్శనకు గుర్తింపుగా నార్నూర్ మండ లానికి రూ.1.5 కోట్లు పుర స్కారం లభించిందని తెలి పారు. ఇటువంటి జాతీయ స్థాయి గుర్తింపు మరోసారి రావడం నార్నూర్ మండలాన్ని దేశంలోని అత్యుత్తమ ప్రదర్శన చేసే మండలాల్లో ఒకటిగా నిలబెట్టడమే కాక, ఇది మొత్తం జిల్లా ప్రజలకు గర్వకారణమని కలెక్టర్ పేర్కొన్నారు. తాజాగా వచ్చిన డెల్టా ర్యాంకింగ్స్‌తో పాటు, నార్నూర్ ఇప్పటి వరకు వివిధ పురస్కారాలు, ప్రోత్సాహకాలను కలిపి మొత్తం రూ.2.78 కోట్లు పొందింద ని తెలిపారు. వీటిలో ప్రధానమంత్రి అవార్డు, దేశవ్యాప్తంగా టాప్%-%5 ప్రదర్శనలో స్థానం, గవర్నర్ అవార్డు, స్టేట్స్ యూజ్%-%కేస్ చాలెంజ్‌లో 8 లక్షలు, ఎడ్యుకేషన్ విభాగంలో జాతీయ స్థాయిలో 3వ ర్యాంక్, అదేవిధంగా నీతి ఆయోగ్ నుండి 7 ప్రశంసా పురస్కారాలు ఉన్నాయన్నారు. ఈ విజయాలు నార్నూర్ మండలంలోని నిరంతర అభివృద్ధి, శ్రేష్ఠ పాలనతో పాటు ప్రజాకేంద్రీకృత కార్యక్రమాలను ప్రతిబింబంగా నిలుస్తున్నాయనీ కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# విత్తన బిల్లుపై అన్ని వర్గాల అభిప్రాయాలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**





**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 2, (ప్రజా జ్యోతి):** ముసాయిదా విత్తన బిల్లు%-% 2025 రూపకల్పనలో ప్రతి వర్గ అభిప్రాయం కీలకమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమా వేశ మందిరంలో రైతులు, విత్త న డీలర్లు, కంపెనీలు, రైతు ఉ త్పాదక సంఘాలు, శాస్త్ర వేత్త లు, అధికారులు పాల్గొన్న ప్ర త్యేక సమావేశాన్ని ఆయన ఏ ర్పాటు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కొత్త వి త్తన బిల్లు రైతు ప్రయోజనా ల ను కాపాడేలా, నాణ్యమైన విత్తనాల సరఫరాపై కట్టు దిట్ట మైన నియంత్రణలు ఉండేలా రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామస్థాయి రైతు నుంచి శాస్త్రవేత్త వరకు అంద రి సూచనలు ప్రభుత్వం పరిగ ణనలోకి తీసుకుంటుందని చె ప్పారు. అందరి సూచనలను లిఖితపూర్వకంగా సేకరించి రాష్ట్రానికి పంపాలని, నకిలీ విత్తనాలపై కఠినంగా వ్యవ హరించాలని సూచించారు. స మావేశంలో పలువురు రైతులు మాట్లాడుతూ, నాణ్యమైన వి త్తనాల కొరత, అధిక ధరలు, నకిలీ విత్తనాల విక్రయం, విత్త నం వల్ల పంట నష్టపోయినప్పుడు కంపెనీల బాధ్యత వం టి అంశాలను ప్రస్తావించారు. పంటలు విఫలం అయినప్పు డు రైతుకు రక్షణ కల్పించే వి ధానాలు బిల్లులో ఉండాలని కోరారు. రైతు ఉత్పాదక సం ఘాల ప్రతినిధులు మాట్లాడు తూ, స్థానిక విత్తన ఉత్పత్తికి ప్రభుత్వం ప్రోత్సాహం ఇవ్వా లని, నిల్వ, రవాణా సదుపా యాలను విస్తరించాలని కో రారు. చిన్న రైతులకు అందు బాటులో ఉండే విధంగా విత్తన విధానం ఉండాలని సూచించా రు. వ్యవసాయ శాఖ అధికారు లు మాట్లాడుతూ,విత్తన తని ఖీ దళాల బలోపేతం, ల్యాబ్ లలో ఆధునిక పరికరాలు, రై తులకు అవగాహన కార్యక్రమా ల అవసరాన్ని వివరించారు. ఈ సమావేశానికి జిల్లా వ్యవ సాయ అధికారి శ్రీధర్, ఏడిఎ లు, విత్తన కంపెనీల ప్రతినిధు లు, రైతు సంఘాల నాయకు లు, వ్యవసాయ విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తలు, అధికారులు, తది తరులు పాల్గొన్నారు.



